తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





# లేబర్ కోడ్లను రద్దు చేయాలి




**ప్రజావారధి/శాలిగౌరారం**

ప్రజా వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దు కోసం సీఐటీయూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలిగౌరారంలో జైల్ బరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తోందని, రైతులకు గిట్టుబాటు ధర చట్టం, కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, నాయకులు గుండ్లపల్లి వెంకన్న, మక్క బుచ్చిరాములు, తేలుకుంట్ల జగన్, నక్కల జ్యోతి, కల్లూరి లింగయ్య, డెంకెల లింగయ్య, బల్లెం వెంకటయ్య, బల్లెం లక్ష్మయ్య, బల్లెం నవనీత, మెట్టు వసంత, గుండ్లపల్లి సైదమ్మ, సుల్తాన్ రేణుక, సంకటి లింగమ్మ, శంకరమ్మ, గుండ్లపల్లి చంద్రకళ, కల్లూరి రేణుక, బొబ్బిలి మమత, గుండ్లపల్లి రమేష్, కడారి నాగయ్య, ఉడుగు దశరథ, తమ్మిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహావరుణ యాగానికి అడ్డంకులపై బీజేపీ ఆగ్రహం

**ప్రజావారధి/శాలిగౌరారం**




నాగార్జునసాగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న మహా వరుణ యాగానికి అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు నిండాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ యాగానికి విఘాతం కలిగించే కుట్రలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. శాలిగౌరారంలో సోమవారం బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రైతుల శ్రేయస్సు కోసం జరుగుతున్న మహా వరుణ యాగానికి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సయ్యద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేముల ఆంజనేయులు, జిల్లా నాయకులు కుంభం నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి చాడ శ్యాంసుందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మదగోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
మంగళవారం
జనరల్ న్యూస్
11 - 08 - 2026


# ఎస్సీ హోదా కోసం దళిత క్రైస్తవుల నిరసన




**ప్రజావారధి/శాలిగౌరారం**

ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1550 రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం శాలిగౌరారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. మండల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ బోడ ఇజ్రాయిల్, గౌరవాధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షుడు గాజుల రమేష్, ప్రధాన కార్యదర్శి కె.లాజర్, సహాయ కార్యదర్శి మొలుగూరి అంబేద్కర్, కోశాధికారి ఎలిషా, తాందారి సీమోను, డేవిడ్, సందీప్, ఏసుపాదం, మార్కు, ఎస్.రాజు, గుండ్ల అంజయ్య, పెండల వినయ్ తదితరులు పాల్గొన్నారు.